జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 23 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 5

# విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



**కారేపల్లి, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో బస్టాండ్ సెంటర్ పరిధిలో, అంబేద్కర్ సెంటర్ పరిధిలో విద్యుత్తు వోల్టేజ్ తో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి శనివారం సమస్యను అధిగమించడానికి ఏర్పాటు చేసిన 160 KVA రెండు ట్రాన్స్ఫార్మర్లను శనివారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఏ సమస్య అయినా సర్పంచులు, నాయకులు, ప్రజలు నా దృష్టికి తీసుకొస్తే వెంటనే ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, మండల అభివృద్ధి నా ధ్యేయంగా నా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదర వీర ప్రతాప్ టోనీ, మండల కాంగ్రెస్ నాయకులు వార్డు మెంబర్స్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీశైలం, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కించపరిచే మాటలు సహించం

- కొండా కుటుంబం క్షమాపణ చెప్పాలి
- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్



**కారేపల్లి, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను చేతిలో ఉంచుకొని ప్రతిపక్ష ప్రభుత్వాలపై కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ విమర్శించారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైరా ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండా సురేఖ దంపతులకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇచ్చిందని, దాన్ని మరచి సీఎం రేవంత్ రెడ్డి పై వారి కుమార్తె సుస్మిత చేత అనుచిత వ్యాఖ్యలు చేయడం సహించరానిదని అన్నారు. ప్రభుత్వ మంత్రివర్గం లో ఉండి సీఎం ను పలచన చేసే విధంగా కుమార్తెతో మాట్లాడించడం దాన్ని ఖండించకపోవడం అవివేకమన్నారు. కెసిఆర్ నియంతృత్వ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి అందరిని ఐక్యం చేశారని, అందరూ కష్టపడితేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. సమస్యలను పార్టీ అంతర్గతంగా పరిష్కరించుకోవల్సి ఉండగా పార్టీని, ముఖ్యమంత్రిని పలుచన చేసే విధంగా వ్యవహరించడం ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు సహించరన్నారు. ఇప్పటికైనా కొండా సుష్మితను కట్టడి చేయాలని, కాంగ్రెస్ అధిష్టానం

మిగతా 2 లో...





- ఖమ్మం ఖిల్లాపై పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు, సౌకర్యాలు అభివృద్ధి చేయాలి
- స్టార్ గేజింగ్ కోసం టెలిస్కోప్ ఏర్పాటు, క్యాంటీన్ ఏర్పాటు చేయాలి
- పర్యాటకుల కోసం అనువైన పార్కింగ్ స్థలాన్ని తహసీల్దార్ గుర్తించాలి
- రోప్ వే నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- అవసరమైన మెటీరియల్‌ను ముందస్తుగా ప్రణాళిక చేసుకుని పనుల్లో జాప్యం లేకుండా చూడాలి
- షీట్ రాక్ ప్రాంతంలో జియాలజిస్ట్‌తో సమన్వయం చేసుకుని అవసరమైన పరీక్షలు నిర్వహించాలి

# ఖిల్లా రోప్ వే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖిల్లా రోప్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఖిల్లా రోప్ వే నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు,జరుగుతున్న నిర్మాణ ప్రక్రియ,పనుల పురోగతి తదితర వివరాలను సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖిల్లా పైకి వెళ్లి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రోప్ వే నిర్మాణ పనులు ఆశించిన వేగంతో జరగడం లేదని, పనుల్లో వేగం పెంచాలని సూచించారు.నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను ముందస్తుగానే పక్కా ప్రణాళికతో సమకూర్చుకోవాలని,మెటీరియల్ కొరత కారణంగా పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు.నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతి దశ పనులను పూర్తి చేసేలా పక్కా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.రోప్ వే నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖిల్లా ప్రాంతంలో షీట్ రాక్

మిగతా 2 లో...

# రీ-సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- శాటిలైట్ ఆధారిత సర్వే వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి
- భూ విస్తీర్ణం, హద్దుల వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి
- రీ–సర్వే వివరాలు భవిష్యత్‌లో దీర్ఘ కాలం పాటు వినియోగంలో ఉంటాయి
- భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్ అందించనున్నాం



**పాలేరు ఆర్.సీ ఆగస్టు22 ప్రజాజ్యోతి** రీ–సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో కొనసాగుతున్న రీ–సర్వే, డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న

మిగతా 2 లో...

# అభివృద్ధి పథంలో ఎర్రుపాలెం మండలం

- మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం అభివృద్ధి పథంలో పయనిస్తుందని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పేర్కొన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం.ఎస్.ఎస్. శారదాదేవి అధ్యక్షతన

మిగతా 2 లో...

## ఖిల్లా రోప్ వే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నందున జియాలజిస్ట్‌తో సమన్వయం చేసుకుని భౌగోళిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణానికి సంబంధించిన అవసరమైన అన్ని సాంకేతిక పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.రోప్ వే నిర్మాణం అత్యంత పటిష్టంగా, సురక్షితంగా ఉండేలా అన్ని సాంకేతిక ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి నిర్మాణ దశలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

**ఖమ్మం ఖిల్లాపై పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేయాలి**

ఖమ్మం ఖిల్లాకు మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక ఆకర్షణ కార్యక్రమాలు, సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖిల్లాపై స్టార్ గేజింగ్ కోసం టెలిస్కోప్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, దీనివల్ల సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కల్పించడంతో పాటు పర్యాటక ఆకర్షణ మరింత పెరుగుతుందని అన్నారు.పర్యాటకుల సౌకర్యార్థం ఖిల్లాపై ఒక క్యాంటీన్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా పర్యాటకులకు అవసరమైన ఆహార, త్రాగునీటి సౌకర్యాలు అందడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు.పర్యాటకుల వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఖిల్లాకు వచ్చే పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కింగ్ ప్రాంతాన్ని ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర,సంబంధిత అధికారులు,ఇంజినీరింగ్ అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రీ–సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను క్షేత్రస్థాయి సర్వే వివరాలతో పరిశీలించారు.ఈ సందర్భంగా భగత్‌వీడు గ్రామానికి చెందిన ఎ. వీరభద్రం, కె. శ్రీనివాస రెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, తదితరుల భూముల సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రీ–సర్వేలో భాగంగా చేపడుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియలో సర్వే బృందాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. శాటిలైట్ సాంకేతికతను ఉపయోగించి సర్వే నిర్వహిస్తున్నందున క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉన్న భూ విస్తీర్ణం మేరకే వివరాలు నమోదవుతాయని కలెక్టర్ తెలిపారు. రీ–సర్వే ద్వారా నమోదు చేసే భూ వివరాలు భవిష్యత్‌లో అనేక సంవత్సరాల పాటు ఉపయోగపడతాయని, అందువల్ల డేటా ఎంట్రీ సమయంలో ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రీ–సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్‌ను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలు, డేటా ఎంట్రీలో నమోదు చేసిన వివరాలకు పూర్తి అనుసంధానం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఆర్ఐ జ్యోతి , సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బాలబాలికకు భద్రమైన బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత

## జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

- విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం అత్యంత ఆవశ్యకం
- గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పాఠశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను టీచర్లు నిశితంగా గమనించాలి





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రతి చిన్నారికి సురక్షితమైన, భద్రమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవల పథకం–2024 క్రింద బాలల సంరక్షణ అధికారుల కోసం ఏర్పాటు చేసిన ఒక రోజు ప్రత్యేక అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ,తల్లి కోడి తన రెక్కల కింద పిల్లలను పెట్టుకుని ప్రమాదాల నుండి ఎలా ఆప్యాయంగా కాపాడుకుంటుందో, సమాజంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అదే రీతిలో ప్రేమతో, బాధ్యతతో సంరక్షించాలని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు చిన్ననాటి నుంచే చట్టాలపై,తమ ప్రాథమిక హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో చిన్న పిల్లలకు 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్' గురించి సరైన రీతిలో అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలన్నారు.అనవసరపు స్పర్శను గుర్తించి,వెంటనే తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు తెలిపేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు.విద్యార్థుల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు (భయం, ఒంటరితనం, ఆందోళన) కనిపిస్తే టీచర్లు వెంటనే గమనించాలన్నారు.పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే మార్గదర్శకులుగా నిలవాలన్నారు.బాలల సంరక్షణ అధికారులు తమ విధులను కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ,పిల్లలపై జరుగుతున్న వేధింపులపై తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలన్నారు. మొక్కై వంగనిది..మానై వంగునా అనే సామెతను గుర్తు చేస్తూ, బాల్యం నుంచే పిల్లలకు మంచి నడవడిక,బుద్ధులు, నైతిక విలువలు నేర్పించడం చాలా అవసరమని తెలిపారు. బాల్యాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దితేనే భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ,నేటి డిజిటల్ యుగంలో సమాజం చాలా వేగంగా మారుతోందని, దీనివల్ల బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు కూడా కొత్త రూపు సంతరించుకుంటున్నాయని అన్నారు. అధికారులందరూ చట్ట పరిధిని, తాజా నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చట్టాల అమలు క్షేత్రస్థాయిలో మాత్రమే స్పష్టమైన ఫలితాలను ఇస్తుందని, అందుకే ప్రాథమిక స్థాయిలో పనిచేసే సిబ్బందికి చట్టాలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందన్నారు.బాలల సంక్షేమం, హక్కుల కాపాడటంలో ఎలాంటి అలసత్వానికీ తావులేదని స్పష్టం చేశారు.ప్రతి బిడ్డకు సురక్షితమైన వాతావరణం కల్పించేలా జువైనల్ జస్టిస్ యాక్ట్, పోక్సో చట్టం వంటి విధానాలను బాధ్యతాయుతంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో న్యాయమూర్తులు డా. పి.పి.కృష్ణ అర్జున్, డా. జి.వి. మహేష్ నాథ్, వి. శ్రీనయ్య, ఎం.శ్రీనివాస్, ఎం. కల్పన, వి. శివ రంజని, టి. మురళి మోహన్, పి.దేవి మానస, షేక్ మీరా ఖాసీం సాహెబ్, కె.జ్యోతిర్మయి, బి.రజని,వై.బిందుప్రియ, ఏ.ప్రవీణ్, బి. నాగలక్ష్మి , జి. అఖిల గౌడ్, వి. దీప్తి, జి. నిష్క, బి. నాగ సుమ బాల, వి. లావణ్య, జిల్లా బాల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కించపరిచే మాటలు సహించం

(మొదటి పేజీ తరువాయి...)

కొండా దంపతులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రా అభివృద్ధి కి అహర్నిశలు పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చరిష్మాను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ట ను దెబ్బతీయటానికి బిజెపి టీఆర్ఎస్ కలిసి చేసిన కుట్రలో భాగంగానే అమెరికా పర్యటనకు అనుమతులు నిరాకరణ అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలలో పాతకపోతుందని భయపడిన బిజెపి టిఆర్ఎస్ లు సీఎం అమెరికా పర్యటనకు అడ్డంకులు సృష్టించిందని అన్నారు . సీఎం పర్యటన పై బిజెపి నేత అరవింద్ కుమార్ వ్యాఖ్యలు పరిణితి లేని తనానికి నిదర్శనమన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగదని ప్రజల ఆశీర్వాదం తో రాష్ట్రాన్ని మరింత పురోగతి అభివృద్ధి సాధిస్తుందన్నారు. వైరా నియోజకవర్గానికి పామాయిల్ ఫ్యాక్టరీని తీసుకొచ్చానని, సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇప్పించానన్నారు. బుగ్గ వాగును వినియోగించుకొని సింగరేణి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని తెలిపారు. మండల కేంద్రం కారేపల్లిని పట్టణం రీతిగా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార తయారీ కేంద్రాన్ని కారేపల్లి లో ఏర్పాటుచేసి అక్కడనుండి పాఠశాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నానని, సర్పంచులు తనపై అలగకుండా అభివృద్ధి చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్ ,నాయకులు అడ్డగోడ ఐలయ్య, పెద్ద బోయిన ఉమా శంకర్, విష్ణువర్ధన్ రెడ్డి, పొలగాని శ్రీనివాస్, గుగులోతు బీముడు, ధారావత్ వినోద్, బోళ్ల రమేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్, సర్పంచులు మేదరి వీర ప్రతాప్, బానోతు రాందాస్, భూక్య బాలు, బానోతు హీరాలాల్, మండల నాయకులు ఎండి అనీఫ్, బోడ సెట్ రామ్, తాజుద్దీన్, ఎండి అనీఫ్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో ఎర్రుపాలెం మండలం

(మొదటి పేజీ తరువాయి...)

శనివారం మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై బండారు నరసింహారావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సూచనలతో మార్గదర్శకత్వంలో మండలం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. బట్టి విక్రమార్క అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నిధులు వెచ్చించి మండలాన్ని అని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్ల వసతిని కల్పిస్తున్నామని, రేషన్ కార్డులు అందరికీ ఇస్తున్నామని, సోమవారం నుండి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, రైతులందరికీ రుణమాఫీ సౌకర్యం కల్పించామని, రైతు భరోసా అందిస్తున్నామని, గ్యాస్ సబ్సిడీని అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు పాఠశాలలో అల్పాహార సౌకర్యం కల్పించి పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ ను అందిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన పంటలను మార్కెట్లకు తరలించి తమ ఉత్పత్తులకు భద్రత కల్పిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను వెల్లడించారు. అనంతరం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల అభివృద్ధి, వివిధ శాఖల ప్రగతి తదితర అంశాలపై చర్చించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఫిరంగి, తహసీల్దార్ సునీతా ఎలిజబెత్,ఎంపీడీవో ఎం.ఎస్.ఎస్. శారదాదేవి, ఎంపీఓ కృష్ణ, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జననం మరణ రిజిస్ట్రేషన్లు వెంటనే చేయించుకోవాలి

- ఎమ్మార్వో వి. వెంకటేశ్వర్లు



**కారేపల్లి, ఆగస్టు 22, ప్రజా జ్యోతి:** జనన, మరణ, వివాహ రిజిస్ట్రేషన్లు వెంటనే చేయించుకోవాలని సింగరేణి ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు జనన మరణ వివాహ రిజిస్ట్రేషన్లు ఆయా గ్రామపంచాయతీ పరిధిలో నెల రోజుల లోపు చేయించుకోవాలి, అటుపిమ్మట రిజిస్ట్రేషన్ చేయించుకున్న సో ఫస్ట్ క్లాస్ మెజిస్టిస్ ద్వారా సర్టిఫికెట్లు పొందాల్సి ఉంటుంది. ఆగస్టు ఆరో తారీకు నుంచి ఈ నియమ నిబంధనను ప్రభుత్వం జారీ చేసింది. కావున మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ముమ్మురంగా పారిశుద్ధ్య పనులు

- బ్లీచింగ్ తో మెరిసిపోతున్న వీధులు





**వేంసూర్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు పారిశుద్ధ్య పనులు ప్రారంభం చేశారు వర్షకాలంలో కాలువలు నీటి గుంతలు కుళాయి దగ్గర స్కూల్ దగ్గర కమ్యూనిటీ హాల్ దగ్గర పారిశుద్ధ్య పనులు వేగవంతం చేశారు ఎక్కడికి అక్కడ మురుగునూరు చేరకుండా పనులు ప్రారంభం చేస్తున్నారు ప్రతి వీధిలోను బ్లీచింగ్ జల్లుతూ దోమల నివారణకు సాధ్యమైన పనులు ప్రారంభం చేస్తున్నారు చాలా పంచాయతీల్లో ప్రతి వీధిలో బ్లీచింగ్ జల్లుతూ దోమలు నివారణకు పనులు చేస్తున్నారు ఇటీవల కాలంలో ప్రతి గ్రామంలో కూడా టైఫాయిడ్ జ్వరాలు ప్రభావం ఎక్కువైంది కొనచోట్ల మలేరియాతో బాధపడేవారు ఉన్నారు ఇవన్నీ కూడా త్రాగునీరు కలుషితం వల్ల నీటి గుంటలో దోమలు పెరగటం వల్ల ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడిచే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి గ్రామపంచాయతీలో అధికారులు ఆదేశాలు మేరకు సర్పంచులు వారి యొక్క విధులు ప్రతి గ్రామంలో ఎటువంటి అపరిశుద్ధత లేకుండా పారిశుద్ధ్య పనులకు పెద్దపీట వేస్తున్నారు కొన్ని గ్రామాల్లో సర్పంచ్ల దగ్గరుండి ఈ పనులు నిర్వర్తిస్తున్నారు కొన్నిచోట్ల వార్డు మెంబర్లు దగ్గరుండి తమ వార్డులో ఎటువంటి అపరిశుద్ధం లేకుండా క్లీన్ చేస్తున్నారు చెత్త చెదారు తీసేసి దోమలు మందులు జల్లుతు పరిశుభ్రత కార్యక్రమం మొదలుపెట్టారు.

## విద్యార్థులకు పొంగులేటి ట్రస్ట్ చేయూత



**కల్లూరు, ఆగస్టు 22: ప్రజా జ్యోతి** కల్లూరు జడ్పీఎస్ పాఠశాలలో విద్యార్థులకు పొంగిలేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో 250 ప్లేట్లు 250 గ్లాసులు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగిరెడ్డి మాధురి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపీఎస్ వసుంధర అజయ్ యాదవ్ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పొంగులేటి ట్రస్ట్ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ క్రమశిక్షణతో విద్యానభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని వసుంధర సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఎస్ఐ డి హరిత, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఎంఈఓ పద్మ, పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా కలం యోధుడు షయాద్ సోయాబుల్లాఖాన్ 78వ వర్ధంతి వేడుకలు

- టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 వ్యవస్థాపకులు మామిడి సోమయ్య యూనియన్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, కార్యదర్శి అర్వపల్లి నగేష్
- అసమాన కలం యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నిరంకుశత్వంపై అక్షరాన్నే ఆయుధంగా మలిచి, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అసమాన కలం యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని, ప్రజాస్వామ్య పాలన రావాలని కోరుతూ తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ధీర జర్నలిస్టుగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు.షోయబుల్లా ఖాన్ 1920 అక్టోబర్ 17న ఖమ్మం జిల్లాలోని సుబ్లేడు గ్రామంలో హబీబుల్లా ఖాన్, లాయహున్నిసా బేగం దంపతులకు జన్మించారు.ఆయన తండ్రి హబీబుల్లా ఖాన్ రైల్వే శాఖ లో పనిచేసేవారు. మహాత్మాగాంధీకి ఆయన వీరాభిమాని. గాంధీజీ పట్ల ఉన్న అభిమానంతో తన కుమారుడిని ప్రేమగా 'షోయబుల్లా గాంధీ' అని పిలిచేవారని చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి.బాల్యం నుంచే షోయబుల్లా ఖాన్ కు సమాజం పట్ల అవగాహన పెరిగింది.బొంబాయిలో ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీ.ఏ తో పాటు జర్నలిజం విద్యను అభ్యసించారు. మంచి ఉద్యోగం పొందే అవకాశాలు ఉన్నప్పటికీ నిరంకుశ పాలనను ప్రశ్నించేందుకు జర్నలిజాన్ని తన వృత్తిగా ఎంచుకున్నారు.జాతీయ భావాలను ప్రోత్సహిస్తున్న 'తేజ్' ఉర్దూ వారపత్రికలో సబ్‌ఎడిటర్‌గా చేరిన షోయబుల్లా ఖాన్ నిజాం పాలకులు, అనుచరులైన భూస్వాములు, రజాకారులు ప్రజలపై సాగిస్తున్న దురాగతాలను తన రచనల ద్వారా ఎండగట్టారు. ఆయన రచనలు నిజాం పాలకులకు ఆగ్రహం తెప్పించడంతో 'తేజ్' పత్రిక నిషేధానికి గురైంది.ఆ తర్వాత మందుముల నరసింగరావు ఆధ్వర్యంలో నడిచిన 'రయ్యత్' ఉర్దూ పత్రికలో చేరి తన కలానికి మరింత పదును పెట్టారు. బెదిరింపు లేఖలు వచ్చినప్పటికీ ఆయన వెనక్కి తగ్గలేదు.చివరకు 'రయ్యత్' పత్రిక కూడా నిజాం ప్రభుత్వ ఆగ్రహానికి గురై మూతపడింది. అయినప్పటికీ ప్రజల తరపున తన పోరాటాన్ని కొనసాగించాలని షోయబుల్లా ఖాన్ నిర్ణయించుకున్నారు.

**'ఇమ్రోజ్' పత్రిక స్థాపన...**స్వయంగా జాతీయ భావాలతో కూడిన పత్రికను ప్రారంభించాలని నిర్ణయించుకున్న, షోయబుల్లా ఖాన్ తన తల్లి, భార్య నగలను విక్రయించి వచ్చిన డబ్బుతో,బూర్గుల రామకృష్ణారావు ఇంటిని అద్దెకు తీసుకుని 'ఇమ్రోజ్' అనే ఉర్దూ దినపత్రికను ప్రారంభించారు.1947 నవంబర్ 15న 'ఇమ్రోజ్' తొలి సంచిక వెలువడింది.ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పత్రికను ప్రజల గొంతుకగా తీర్చిదిద్దారు. నిజాం నిరంకుశత్వం, రజాకారుల మతదురహంకారం, ప్రజలపై జరుగుతున్న దాడులను ఆయన తన సంపాదకీయాలు, కథనాల ద్వారా తీవ్రంగా విమర్శించారు.దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడానికి నిజాం నిరాకరించాడు. ఈ పరిస్థితుల్లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని షోయబుల్లా ఖాన్ 'ఇమ్రోజ్' ద్వారా బలంగా డిమాండ్ చేశారు.జాతీయ ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం కావాల్సిన అవసరాన్ని వివరిస్తూ, ఆయన అనేక సంపాదకీయాలు రాశారు.హైదరాబాద్ ప్రజల్లో ఎక్కువమంది ఉర్దూ చదువుకున్నవారు కావడంతో 'ఇమ్రోజ్' రచనలు ప్రజలు, మేధావులపై గణనీయమైన ప్రభావం చూపాయి.1948 జనవరి 29న 'ఇమ్రోజ్'లో ప్రచురించిన 'పగటి ప్రభుత్వం–రాత్రి ప్రభుత్వం' అనే సంపాదకీయం షోయబుల్లా ఖాన్ ధైర్యసాహసాలకు నిదర్శనంగా నిలిచింది. ఆయన రచనలు నిజాం ప్రభుత్వానికి, రజాకారులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి.

**ఖాసిం రజ్వీ బెదిరింపులు...**షోయబుల్లా ఖాన్ పై రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వీ నుంచి బెదిరింపులు వచ్చాయి.అయినప్పటికీ ఆయన తన రచనా పోరాటాన్ని ఆపలేదు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడికి వెళ్లి వాస్తవాలను వెలుగులోకి తెచ్చారు.1948 ఆగస్టు 19న నిజాం వ్యతిరేకంగా వార్తలు, వ్యాసాలు రాస్తే చేతులు నరికేస్తామని, ఖాసిం రజ్వీ బహిరంగంగా హెచ్చరించినట్లు,చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. అయితే షోయబుల్లా ఖాన్ మాత్రం వెనక్కి తగ్గలేదు. సత్యం కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోవడం కూడా గర్వించదగ్గ విషయమేనని ఆయన ధైర్యంగా ప్రకటించారు.ఆగస్టు 21 అర్ధరాత్రి దారుణ దాడి.1948 ఆగస్టు 21 అర్ధరాత్రి కాచిగూడ ప్రాంతంలోని 'ఇమ్రోజ్' కార్యాలయంలో పని ముగించుకుని షోయబుల్లా ఖాన్ తన బావమరిది ఇస్మాయిల్ ఖాన్‌తో కలిసి ఇంటికి బయలుదేరారు.చప్పల్ బజార్ ప్రాంతానికి చేరుకున్న సమయంలో సాయుధ దుండగులు ఆయనపై దాడి చేశారు. షోయబుల్లా ఖాన్‌పై కాల్పులు జరిపి తీవ్రం గా గాయపరిచారు. అనంతరం ఆయ న చేతులను దారుణంగా నరికారు. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన బావమరిది ఇస్మాయిల్ ఖాన్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. కాల్పుల శబ్దాలు విని స్థానిక ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడంతో దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో ఉన్న షోయబుల్లా ఖాన్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.దేశం కోసం మరణిస్తున్నానని గర్వంగా చెప్పిన షోయబుల్లా.ఆగస్టు 22 తెల్లవారుజామున షోయబుల్లా ఖాన్ స్పృహలోకి వచ్చారు. తన చివరి క్షణాల్లో కూడా ఆయన ధైర్యాన్ని కోల్పోలేదు. మరణం అనివార్యమని, మంచి లక్ష్యం కోసం ప్రాణాలు అర్పించడం గర్వించదగ్గ విషయమని తన తల్లిదండ్రులకు, భార్యకు ధైర్యం చెప్పినట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి.నిజాం నిరంకుశత్వాన్ని తన కలంతో సవాలు చేసిన షోయబుల్లా ఖాన్ 28 ఏళ్ల వయసులోనే 1948 ఆగస్టు 22న తుది శ్వాస విడిచారు.షోయబుల్లా ఖాన్ తన మతానికి చెందిన నిజాం పాలకుడే అయినప్పటికీ నిరంకుశ పాలనను సమర్థించలేదు.రజాకారులు తన మతస్తులే అయినప్పటికీ వారి దారుణాలను ఖండించడంలో వెనుకాడలేదు. మతం పేరుతో జరిగే మతోన్మాదాన్ని ఆయన వ్యతిరేకించారు.హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని, మతమౌఢ్యం లేని ప్రజాస్వామ్య పాలన ఏర్పడాలని ఆయన కలలు కన్నారు. ఆ లక్ష్యం కోసం నడిరోడ్డుపైనే తన ప్రాణాలను త్యాగం చేశారు.పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక విలువలు, లౌకిక భావాలు, ప్రజల హక్కుల కోసం తన కలాన్ని ఆయుధంగా మార్చుకున్న షోయబుల్లా ఖాన్ త్యాగం నేటి జర్నలిస్టులకు,ప్రజాస్వామ్యవాదులకు స్ఫూర్తిదాయకం. ఆగస్టు 22న ఆయన వర్ధంతి సందర్భంగా ఈ అసమాన కలం యోధుడి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.షోయబుల్లా ఖాన్ అమరత్వం ప్రజాస్వామ్య పోరాటానికి చిరస్మరణీయం.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843 కోశాధికారి వేములకొండ రమేష్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి,టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, కార్యదర్శి కప్పల మధు గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,కిరణ్ కుమార్, గుజ్జు గోపాలకృష్ణ, చిన్నంశెట్టి రాంబాబు, పాగా యోనా, మేకల రవి, మొగిలి నాగేశ్వర రావు, షేక్ మీరా, ఎలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి అభిమానుల జన్మదిన శుభాకాంక్షలు



**కల్లూరు, ఆగస్టు 22: ప్రజా జ్యోతి** మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని కల్లూరు మెయిన్ రోడ్డు రావు గారి టీ కేఫ్ లో మెగాస్టార్ వీరాభిమానులు వాడపల్లి రమేష్, చింతలపూడి కృష్ణ మరియు అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి చిత్రాలతో రూపొందించిన ప్రత్యేక బ్యానర్ ను ఏర్పాటు చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి తనదైన నటన, సేవ కార్యక్రమాలతో కోట్లాదిమంది అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అభిమానులు పేర్కొన్నారు. మెగాస్టార్ మానవతా దృక్పథం సామాజిక సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సినీ ప్రపంచంలో చిరంజీవి ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరిన్ని మంచి చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వాడపల్లి చింతలపూడి కృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోట రామారావు, శీలం రామారావు, ఎన్. సిల్వ రాజ్ యు.సామేలు, మోహన్ రావు, వి బాబురావు, మేకల రాజు, జి. హరి, పల్లం బాలకృష్ణ, అభిమానులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ యడవల్లి నాగరాజు జన్మదిన వేడుకలు

- ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కృషి..
- రిపోర్టర్ గా నాగరాజు సేవలకు అభినందనలు..
- ఘనంగా జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ ఎస్ నాయకులు.
- జర్నలిస్టుగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష
- నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్న నాగరాజు..
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిజం సేవలు..





**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి** హస్నాబాద్ గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి రిపోర్టర్ యడవల్లి నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి నాగరాజుకు ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా జ్యోతి రిపోర్టర్ గా యడవల్లి నాగరాజు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో తనవంతు కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలను వార్తల రూపంలో ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు. జర్నలిస్టుగా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.నాగరాజు భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ రిపోర్టర్ గా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, కొవ్వూరు సత్తిరెడ్డి, మరియు కార్యకర్తలు, కొవ్వూరు సందీప్ రెడ్డి, మోటపోతుల శ్రీనివాస్, మాగి వెంకన్న, మోటపోతుల చిన్న శ్రీనివాస్, తండా అంజయ్య,పసలాది రవి, పల్లి వినోద్, పల్లి భాస్కర్, యాతాకుల నాగేశ్వరరావు, మాగి లక్ష్మణ్, పు రం మల్లయ్య, పసలది సురేష్, పస లా ది వీరన్న, మాగి వెంకటేష్, కొండం ప రమేష్, ,పల్లి అశోక్, మాగి నరేష్, మాగి సురేష్, రేఖ రేణు, మాగి లిఖిత్ కుమార్,స్థానికులు పాల్గొన్నారు.

## ఎంఈఓ మురళి మోహన్ రావుపై సర్పంచుల గరంగరం



**ఎర్రుపాలెం: ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం.ఎస్.ఎస్. శారదాదేవి అధ్యక్షతన శనివారం మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను వెల్లడించారు.సమావేశంలో పలువురు సర్పంచులు మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్‌రావు తీరు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, పలు అంశాల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సమస్యలపై ఎంఈఓను నిలదీశారు. కనీసం సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు సూచించిన సమస్యల పరిష్కారానికి స్పందించకపోవడం సరికాదని పేర్కొన్నారు.కొన్ని గ్రామపంచాయతీల పరిధిలోని పాఠశాలల అభివృద్ధి పనులకు సంబంధించి సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో గ్రామపంచాయతీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రా మాల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల అభివృద్ధి, వివిధ శాఖల ప్రగతి తదితర అంశాలపై చర్చించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి ఫిరంగి, తహసీల్దార్ సునీతా ఎలిజబెత్,ఎంపీడీవో ఎం.ఎస్.ఎస్. శారదాదేవి, ఎంపీఓ కృష్ణ, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాగు నీటి ఎద్దడి నివారణకు బోరు ఏర్పాటు

- బోరును ప్రారంభించిన కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**పాలేరు ఆర్.సీ ఆగస్టు22 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 9 లక్షల రూపాయలను గ్రామంలో త్రాగునీటి సమస్య నివారణకు మంజూరు చేయించడం జరిగిందని అట్టి బోరు మోటార్లను శనివారం కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాల ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాల్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, చాట్ల పరుశురాం,సర్పంచ్ కందునూరి మంగమ్మ మల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ పెరిక జయమ్మ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి సుస్మిత , మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పని సరోజన, గ్రామ వార్డు సభ్యులు పత్తి వెంకటేశ్వర్లు, ఈర్ల నరేష్, కందునూరి లక్ష్మీనారాయణ, వాసంశెట్టి చెన్నమ్మ ,గ్రామ నాయకులు సంద్ర ఉపేందర్, కందునూరి ఏడుకొండలు, కోటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## నేలపై నుంచి డెస్కు లపైకి.. విద్యార్థులకు స్ఫూర్తి చేయూత



**కల్లూరు, ఆగస్టు 22: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకం (USA) ఫౌండేషన్ సౌజన్యంతో 50 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేశారు. సుమారు రూ.3.50 లక్షల విలువైన ఈ బెంచీలను మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు పంపిణీ చేశారు. గతంలో కల్లూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు సందర్శించిన సందర్భంగా కొన్ని పాఠశాలల్లో బెంచీలు లేక విద్యార్థులు నేలపై కూర్చుని చదువుకుంటున్న పరిస్థితిని గుర్తించారు. దీంతో విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించేందుకు ముందుకు వచ్చి మున్సిపల్ పరిధిలోని కళాలివాడ పాఠశాలకు 7, గోపాల దేవబోయినపల్లికి 10, వచ్చా నాయక్ తండాకు 8, హనుమ తండాకు 3, తూర్పు లోకవరానికి మూడు పడమట లోకారానికి 8 బెంచీలు అందించారు. విద్యార్థుల కూర్చుని చదువుకునేందుకు మెరుగైన సౌకర్యం కల్పించారు. అదేవిధంగా మండలంలోని ఇతర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు కూడా త్వరలో డ్యూయల్ డెస్క్ బెంచ్ లు అందించనున్నట్లు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఫౌండేషన్ చేస్తున్న సేవలను విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఎంఈఓ పద్మ స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్దీ రామకృష్ణ, ఉబ్బన వేణుబాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చింతలపూడి కృష్ణ, మర్రెల వెంకటేశ్వరరావు, షేక్ ముజీబ్, తెల్లపుట్ట రాంబాబు, వీరేంద్ర, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీఎల్ కోటాలో పరిశీలిస్తాం..!

- టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర




**పాలేరు ఆర్.సీ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) కోటా లేదా మరోరకంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర సూచించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) శనివారం చేపట్టిన పాదయాత్రలో భాగంగా కూసుమంచి తహశీల్దారు కార్యాలయంలో తనను కలిసిన పాదయాత్ర బృందానికి కలెక్టర్ ఈ మేరకు హామీ ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు. ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని వివరించారు. ఏదో ఒక రకంగా ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సొసైటీల ద్వారా ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఏ రకంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వవచ్చో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే బీపీఎల్ కోటాలో ఇచ్చినా అభ్యంతరం లేదంటున్నారు కాబట్టి... ఆ అంశాన్ని కూడా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట కూసుమంచి తహశీల్దారు సైదులు కూడా ఉన్నారు. అంతకుముందు పాదయాత్ర బృందానికి ప్రైవేట్ ఉపాధ్యాయుల బృందం ఘనంగా స్వాగతం పలికింది. జర్నలిస్టుల పిల్లలు పూల మాలలు వేసి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఇర్షాద్, అజీజ్, శేఖర్ రెడ్డి, ప్రసాద్, కిరణ్, పెంద్ర అంజయ్య, కొమ్ము ప్రభాకర్, పందిరి వెంకట్ రెడ్డి, గర్నె నాగేశ్వరరావు, కర్ణబాబు, జనార్దన్, పాల్గొన్నారు.